PAGES MISSING WITHIN THE BOOK ONLY

Damage Book

శ్రీరస్తు.

కావ్యవిషయసంగ్రహము.

ఇది

శ్రీమాన్ కొమాండూరు-అనంతాచార్యులుగారిచే

భూపాలీయము కావ్యాలంకారచూడామణి మున్నగు లక్షణగ్రంథములయంద

కావ్యవిషయములను సంగ్రహించి రచింపఁబడినది.

వైజయంతియందుఁ బ్రచురితము.

చెన్నపురి:

శ్రీవైజయంతి ముద్రాశాలన్ ముద్రితము.

1897.

వెల 4 అణాలు.

(16) విరుద్ధార్థము తోఁచుపదము విపరీతధీప్రదము.

ఉ. "అకులహీనుండగు నితఁడు, అంబికావిటాసక్తుఁడు"—ఇందు కులహీనవిట శబ్దములు విపరీతములు.

కొందఱు దీనినివదలి విరుద్ధభాషితమును గ్రహించియున్నారు. ఉ. "మిత్రుఁడుడయింపఁగువలయోన్మేషమొదవె"—ఇందు మిత్రకువలయశబ్దములు విరుద్ధములు.

(17) పామరజనులు సాధారణముగా వాడునట్టి శబ్దము గ్రామ్యము.

ఉ. "భామినికటిగల్లములు విభాసిల్లును, కోమలిచన్నుఁబగన్నులు కామునిపందువులొనర్చ"—ఇందు పదములకు పరస్పరము అన్వయముపొసఁగమిచేత గ్రామ్యత్వము.

౪. వాక్యగతదోషములు అక్రమాదులు ఇరువదిరెండగు.

వాక్యమును బొందెడిదోషములు అక్రమము, విసంధికము, పునరుక్తియుతము, వ్యాకీర్ణము, భిన్నవచనము, భిన్నలింగము, ఛందోభంగము, యతిభంగము, న్యూనోపమ, అధికోపమ, న్యూనపదము, అధికపదము, సమాప్తపునరాత్తము, అశరీరము, ప్రక్రమభంగము, పతత్ప్రకర్షము, వాక్యసంకీర్ణము, వాచ్యవివర్జితము, అరీతి, అస్థానసమాసము, సంబంధవర్జితము, వాక్యగర్భితము అని యిరువదిరెండగును.

(1) క్రమముతప్పిన శబ్దముగాని యర్థముగాని కలిగినవాక్యమక్రమము.

ఉ. "శ్రీవిష్ణువర్ధనాఖ్య స్యావరుకీర్తిప్రతాపమహిమలతో రాజీవేందిరవరమిత్రులు కావింతురుచెలిమి"—ఇందు కీర్తిప్రతాపములతో ఇందివరాజీవమిత్రులు చెలిమికావింతురని చెప్పవలసియుండఁగా రాజీవేందీవరమిత్రులు చెలిమికావింతురనుట అక్రమము. ఇది క్రమభంగమనియుఁ జెప్పఁబడును.

(2) లక్షణవిరుద్ధమును గ్రామ్యమునైన సంధిగలవాక్యము విసంధికము.

ఉ. "కులయంబుజబాన్ధుఁడిలబలియింద్రుయుదారులు, అరిగెన్నపరగిరికినుండు"—ఇందు కులాంబుజబాన్ధుఁడు బలీంద్రోదారులు అరిగెనపరగిరికి అనియుండవలసినవాక్యములు కులయంబుజ మొదలగురూపమునుండుట విసంధి.

(3) చెప్పినశబ్దార్థములే మరలఁ జెప్పఁబడు వాక్యము పునరుక్తియుతము.

ఉ. "చక్రిచక్రాయుధుఁడుపోరుసలుపుచోట శార్ఙ్గచాపాస్త్రుఁడాజి నెసంగునెడల"—ఇందు చక్రిచక్రాయుధుఁడు శార్ఙ్గచాపాస్త్రుఁడు అనునవి పునరుక్తులు.

(4) అన్వయమునందు భ్రమపుట్టించువాక్యము వ్యాకీర్ణము.

ఉ. "తలలపరాహాంకమురం బులనాజ్ఞయుఁదాల్చివిశ్వ భూవిభుఁగొలువం దలఁ పుదురరులు"—ఇందు తలలనాజ్ఞయు ఉరంబుల వరాహాంకముఁ దాల్చి యన్వయింపవల యును. ఇట్టి యన్వయమునందు భ్రమమీవాక్యమునఁ గలదుకనుక వ్యాకీర్ణము.

(5) విశేషణవిశేష్యములు వచనభేదము గలిగియుండువాక్యము భిన్నవచనము.

ఉ. "అనిశభంగంబులునునసేవ్యములునైనయంబునిధులెల్లగంభీరమరిమనంబు"—ఇందు అనిశభంగములు మొదలగునవి బహువచనాంతములును గంభీరమరిమనంబు అనునది యేకవచనాంతము నయియున్నది.

(6) మహత్తు నమహత్తుతోను అమహత్తును మహత్తుతోను బోల్చిచెప్పఁబడునది భిన్నలింగము.

ఉ. "చాళుక్యవిభుఁడుపనుపఁ ద్రిశూలంబునుబోని సేనశూరితచేతఁ గూలుదురు వైరులనిలో"—ఇందు త్రిశూలసేనాశబ్దములకు భిన్నలింగత్వము.

(7) ఛందస్సుచెడినవాక్యము ఛందోభంగము.

ఉ. "ఎందును నీరాజునకే, చందంబునలేరు సరిజగములనెల్లన్ సుందరతనుశూ రతను"—ఇందు సరిజగములనెల్లన్ అనుచోట ఛందోభంగము.

(8) ఏపద్యమున కేతావున యతినియతమో ఆపద్యమునకాతావున యతిలేకున్నయెడ యతిభంగమనంబడు.

ఉ. "చెప్పినయెడనిలుపకవడి, దప్పినయతిభంగమనఁగఁ జనుఁదత్కృతినీచొప్పు నెఱుంగుఁడు"—ఇందు దకారమునకుఁ దకారవర్గములేక చకారవర్గముండుటవలన యతి భంగము.

(9) తక్కువైన యుపమానముగలది న్యూనోపమ యనంబడు.

ఉ. "చంద్రతారాభిరామమైచదలువోలిచెఁ,బుండరీకాంకకాసారఖండమనఁగ"—ఇందు చదలునకు కాసారఖండము తక్కువైనయుపమానము.

(10) అధికమయిన యుపమానముగలది యధికోపమ యనంబడు.

ఉ. "వికలముఖులైనయరివధూటికలుగ్లాంతి నలినకైరవకల్హారజాలభంగులైరి"—ఇందు కైరవశబ్ద ముపమకు నధికము.

(11) పదము తక్కువైనవాక్యము న్యూనపదము.

ఉ. ‟పరగండభైరవునిశ్రీ చరణంబుల కెరఁగకున్న సమకూరవనేచరిత”—ఇందు అరులకు అనుపదము తక్కువ.

(12) ఉండవలసినంతకంటె నెక్కువపదములచేరికగలవాక్య మధికపదము.

ఉ. ‟కరవాలభైరవునిచే నరుగుడు రరులర్కమండభాకారములో సురిఁగి”—ఇందు ఆకారములో అనునది యధికము.

(13) ముగించియు మరలఁగూర్చినపదములుగలవాక్యము సమాప్తపునరాత్తము.

ఉ. ‟అవనీశుయశముగుణమణినివహంబులు నెగడ నెగడనిఖిలమునిండెఁ గవివినుతులచేధవళితభువనంబు”—ఇందు నిఖిలమునిండెననుక్రియతో ముగిసినవాక్యముతో కవివినుతులచే ధవళితభువనంబు అనుపదములు నన్వయించునవియై వెనుకఁజేరియున్నవి.

(14) క్రియలేనివాక్య మశరీరము.

ఉ. ‟కుశలుఁడగునృపతిసతతము కృశకులధర్ములను సహజకృత్రిమగుణులఁ బిశునుల”—ఇందు శిక్షింపననుక్రియాపదములేదు.

(15) అనుక్రమములేనివాక్యము ప్రక్రమభంగము.

ఉ. ‟నారలుచీరలుమనురాహారంబులుకూరలడీవియాలయము.”—ఇందు నారలు మొదలగుశబ్దములవలె అడవియాలయశబ్దములు బహువచనములుగాక యేకవచనములుగా నుండుటప్రక్రమభంగము. ‟శౌరిదానవారిచక్రధారి, నభవుఁ మితవిభవుననవద్యచారిత్రు, విష్ణుఁగొల్తుజిష్ణుఁగృష్ణు.” ఇందు అభవునిత్యాదివాక్యమునందు అనుప్రాసముచెడుట ప్రక్రమభంగము.

(16) ప్రకర్షముతోఁచనివాక్యముపతత్ప్రకర్షము.

(ప్రకర్షము – ఆధిక్యము = మేలిమి.)

ఉ. ‟ఏచిమార్కొనుపులులఁగ్రొవ్వేసఁగుపులులఁ, బొఱుమృగములఁద్రుంచునీభటుఁడు” అనునిట్టివాక్యమునందు విపరీతమార్గమునఁజెప్పుట పతత్ప్రకర్షము. ‟గవయభల్లూకమృగీ వితతివిభేదనగర్వాయతసింహాభీలమీమహాటవి.”—ఇందు గవయభల్లూకమృగీవితతి చేత భేదనమనుటవలన పతత్ప్రకర్షము.

(17) రెండువాక్యములను సంబంధించినపదములు

పరస్పరముకలయఁగూర్పఁబడునెడ

వాక్యసంకీర్ణము.

ఉ. "పొగడుదురీభూకాంతుఁడుజనులెల్లననేకగుణాన్వితుఁడటంచు."—ఇందు ఈభూకాంతుఁడు అనేకగుణాన్వితుఁడటంచు జనులెల్లఁబొగడుదురు అనురెండువాక్యములపదములు ముందువెనకలుగాఁగలయఁబడియున్నవి.

(18) వాచ్యవిరహితమైనవాక్యమువాచ్యవివర్జితము.

ఉ. "ఆజినభవునైనఁదెగడునితనిబాహుదీప్తాసి" అనిచెప్పవలసినచోట ఆజినభవుదెగడును అనిచెప్పినపక్షమున వాచ్యవర్జితమగును. ఐనన్ అనునది యిందువాచ్యము. (వాచ్యము = వచింపఁదగినది.)

(19) రసమున కనుగుణముగానిపదముల కూర్పుగలవాక్యము అరీతి.

ఉ. "విటజనహృదయగ్రసనాగ్రహాగ్రహిళదృష్టిసమగ్రోదగ్రమతివశృంగారము" ఇందు శృంగారమునకు అనుగుణముగాని వర్ణాడంబరము అరీతి.

(20) సమాసస్థానమునందుఁ గూర్పరానిపదములు కూర్చినవాక్య మస్థానసమాసము.

ఉ. "రిపులననిఁదునిమెదనేనిపుడని వికటభ్రుకుటీవిపులక్రోధాంధుఁడయ్యె వీరుండు"—ఇందు వికటభ్రుకుటీత్యాదిసమాసము అస్థానము.

(21) పరస్పరసంబంధములేనిపదములతోడివాక్యము సంబంధవర్జితము.

ఉ. "కరులు శైలములు తురంగంబులు భంగంబులు సమరాంబుధిపరితరణియితనియసి"—ఇందు శైలాదిశబ్దములకు ఒకటొకటికి సంబంధము కానఁబడదు.

(22) నడుమనొకవాక్య మడఁగియుండువాక్యము వాక్యగర్భితము.

ఉ. "ఖలులొ వెడమతులతోడిసంగతికడుహితమిదినీకొనర్పఁగావలదు"—ఇందు కడుహితమిది అనునది గర్భవాక్యము.

కొందఱమతంబున నిందుఁగొన్నిదోషంబులు గ్రాహ్యంబులుగావు.

౫. అర్థగతదోషంబు లపార్థాదులు పదునేడు.

అర్థమునఁబొందు దోషములు అపార్థము, వ్యర్థము, హీనోపమము, అధికోపమము, ససంశయము, ఏకార్థము, అతిమాత్రము, భిన్నము, అపక్రమము, పరుషము, అసదృశోపమము, అప్రసిద్ధోపమము, హేతుశూన్యము, విరసము, నిరలంకృతి, విరుద్ధము, అసంగతి (సహచరచ్యుతము) అశ్లీలము అని పదునెనిమిదిదోషములు అగును. కొందఱు సహచరచ్యుతాశ్లీలములనుత్రోసి పదియేడే దోషములందురు. మఱికొందఱు సహచరచ్యుతమే అసంగతి యశ్లీలమును జేరఁగా పదునెనిమిదియందురు.

(1) సముదాయార్థశూన్యము అపార్థము.

(సముదాయము = పదసముదాయము - వాక్యము.)

ఉ. క॥ ధనదునకు నెంచ నంగన, లనుములు నానకి మునఁ బంధనా పాతాళం, బునఁ బాములెన్నిగలవో, యనఁగన పార్థంబు వాచికార్థము లేమిన్”—ఇందు చెప్పఁబడిన యర్థమిది యని యేర్పడినది కాదు గనుక అపార్థము.

(2) ప్రయోజనము లేని యర్థము వ్యర్థమనంబడు.

ఉ. “తే॥ మీరు పెద్దలు కులము రు పౌరుషంబు । విశ్రుతంబులు గుణములీవితతు లేల। యనిపుఁ గొలువరు దారనవ్యర్థ మయ్యెఁ । దొలుత పలుకులు భజన హేతువులు గామి.”—ఇందు రాజును గొలుచుటకు కారణములు గాని మాటలు నిరర్థకములు. “ఫేనిలంబైన జలధి దాఁటె ననిలతనయుఁడు”—ఇందు ఫేనిలత్వము వ్యర్థము.

(3) హీనమయిన యుపమగలది హీనోపమము.

ఉ. “కుక్కలును బోలెదనుజులు, మిక్కుటముగఁ గదిరి సురలు మృగముల భంగిన్, దిక్కులు చెడి పాఱిరి.”—కుక్కలను బోలెనను నెడ హీనోపమము.

(4) అధికమయిన యుపమగలది యధికోపమము.

ఉ. “అకుటిలగతిఁ గొలఁకులలో, బకములు మునివరులఁ బోలెఁ బరఁగె.”—ఇందు బకములు మునివరులను బోలెననుట అధికోపమము.

(5) వాక్యార్థసంశయముగల యెడ ససంశయమగు.

ఉ. “నీ పన్నపలుకు చెప్పను నా వెలఁదికి నలుగ నేల యనసంశయమై భావింపఁబడు నీవును, నా వెరపు సన్నగామిన న్యాగ్సంబై”—ఇందు అన్నయను ఏ అన్న యా చెప్పుటయా అను సంశయము కలుగుటచే నిట్టిది ససంశయము.

(6) భేద మేర్పడని వాక్యార్థ మేకార్థము.

ఉ. “మలయసమీరము మలసెను మలగొనియెఁ బటీరశైలమారుతము”—ఇందు మలసెను మలగొనియెను అనువానియందేకార్థము.

(7) లోకసామాన్యమును మీఱిన యర్థము అతిమాత్రము.

ఉ. “ఏకోదకము సఁజేడు జగ మను మన్ మితముగ నరిసతు లేర్చినఁ బ్రతతా కృతిన దులు పర్వె బాష్పజలములన్” ఇందు మితముగ నేడ్చిన బాష్పజలముల నదులు పర్వెననుట యతిమాత్రము.

(8) సంబంధము లేని యర్థము భిన్నము.

ఉ. "నలువభవదహితకీర్తులు నలుపులుగావించుతలఁపునంజేసిసుమీ, మలినత్వము కుజనమనఃస్థలములని డెను"—ఇందు అహితకీర్తులకును కుజనమనస్థ్సలులకు సంబంధము గానఁబడదు.

(9) క్రమముతప్పి ముందువెనుకలుగా నుండునట్టియర్థ మపక్రమము.

ఉ. "పురుషుఁడొక్కఁడుపరిణయంబునకుమున్న వరుసనమకూర్చెసీమంతపరికరములు"—ఇందు పరిణయమునకు ముందె సీమంతపరికరములుగూర్చుట అపక్రమము.

(10) అతిక్రూరమయినయర్థము పరుషము.

ఉ. "వేఁడెదునర్థులఁగనుఁగొ వాఁడికఠారమునఁజెండెవలదా"—ఇందు అర్థులను గనుఁగొనఁగా కఠారమున నఱకుట క్రూరమయినయర్థము.

(11) ఈడుకాని యుపమగలయర్థ మసదృశోపమము.

ఉ. "వసుధాపతికోపాగ్ని ప్రసరంబులచేతరజత పర్వతభంగిన్ వెసవెలిఁగెఁబోరన్"—ఇందు అగ్నిప్రసరములును రజతపర్వతములును అసదృశములు.

(12) ప్రసిద్ధముగాని యుపమగలయర్థ మప్రసిద్ధోపమనాఁబడు.

ఉ. "బాష్పకణకీర్ణమైయొప్పుపణఁతిమోము మంచునిండినతొగపువ్వుమాడ్కి" ఇందు ముఖమునకును తొగపువ్వునకును ఉపమాత్వమప్రసిద్ధము.

(13) హేతువులేక చెప్పఁబడునర్థము హేతుశూన్యము.

ఉ. "చర్మగోరక్షణార్థంబుచంపుఁబులుల ననకమిన్నకి పులివేఁటలాడు నృపుఁడు శూరుఁడైయున్నదిహేతుశూన్యమయ్యె"—ఇందు హేతువులేమి తేటపడుచున్నది.

(14) ప్రస్తుతరసయుక్తముకానిది విరసము.

ఉ. "తలఁపవుచూపులునిద్దపుటెలనగవులునింతయొప్పు నేభయమున నిచ్చలుఁగను నదిసతులకు"—ఇందు భయమునకు ప్రస్తుతమయిన రౌద్రరసము చెప్పఁబడక శృంగార రసము చెప్పఁబడెను.

(15) అలంకారములేనియర్థము నిరలంకృతి.

ఉ. "నీచుఁడు సభలోపల దుర్వాచాలతనాత్మదోషవంచితుఁడగు"—ఇందు నీచుఁడు ఆత్మదోషవంచితుఁ డగుననుచో నలంకారము పొసఁగదు.

(16) దేశకాలాదులకు సరిపడనియర్థము విరుద్ధము.

అది దేశవిరుద్ధము, కాలవిరుద్ధము, లోకవిరుద్ధము, దిగ్విరుద్ధము, సమయవిరుద్ధము అని పంచవిధము.

ఉ. (1) ‘‘మరుదేశంబునఁబెక్కులు పరిపూరితసలిలనదులఁ పరఁగిపిపాసాతురులఁ దనియించు’’—ఇందు మరుభూమిని బెక్కునదులు జలపూర్ణములై ప్రవహించెనమటచే దేశవిరుద్ధత్వము దోఁచుచున్నది.

(2) ‘‘గ్రీష్మకాలంబు మత్తిల్లికేకులాడె నింద్రగోపంబు లిలమీఁద నెల్లఁబొలిచెఁ జాఁగెఁబ్రథమాంబువులకునైచాతకంబులు’’—ఇందు గ్రీష్మమునందువర్షర్తుధర్మములు చెప్పుట చేత కాలవిరుద్ధత్వము సిద్ధించుచున్నది.

(3) ‘‘ఘనగజకుంభంబులతో మొనయుఁబ్రవాళంబువెలయు ముత్తెపుగములయ్యె నుఁబోతులకొమ్ములలో’’—ఇందు ఏనుఁగుకుంభములతో ప్రవాళముఁపోలుటయు ముత్తెములు ఎనుఁబోతుకొమ్ములందుఁ బుట్టుటయు లోకవిరుద్ధములు.

(4) ‘‘ఉదగంబుధివీచులనున్మదుఁడైక్రీడించెదాక్షిణాత్యుఁడు’’—ఇందు ఉత్తరపు సముద్రమునందు దక్షిణదేశస్థుఁడు క్రీడించెనుటచే దిగ్విరుద్ధము.

(5) ‘‘అమరఁగఁబులితోలును మస్తమునం బలుజడలుదాల్చి సౌగతుఁ డొప్పెన్ హిమకరశేఖరుఁగుడిని’’—సౌగతుఁడు పులితోలును జడలునుదాల్చుట సమయవిరుద్ధము. ఇట సమయమనఁగా మతము.

(17) జతపడనివాని జతపడునట్లుచెప్పెడియర్థము అసంగతి.

ఉ. ‘‘శ్రుతముశాంతియు నితనికిఁజుట్టలనఁగ, దయయుదానంబు నితనికిదయితలనఁగ’’ అనుచో శ్రుతశాంతులునుదయాదానములును జతపడఁజెప్పుటయసంగతి. ‘‘పరఁగు నెలచేతగగనంబరుదుగఫేనంబుచేతనంబుధపరఁగున్’’—అనుచోట గగనమునకు నెలచేతను అంబుధికి ఫేనముచేతను ప్రకాశవ్యాప్తులు అసంగతములు. (ఇదియే సహచరభ్రష్టము).

(18) సిగ్గు మొదలగువానిఁ బుట్టించునర్థము అశ్లీలము.

ఉదాహరణము పదగతదోషములం దశ్లీలముఁ జూచునది.

నాయకలక్షణము.

అ॥ ఈ చెప్పఁబడినదోషములు లేనిదియు గుణములుగలదియునైన కావ్యమునకు రసాలంబనులగు నాయకులు నలుగురుగలరు. వారిక్రింద వివరింపఁబడుదురు. (రసము= శృంగారాదిరసము. ఆలంబనులు = చోటయినవారు).

౧. శీలాభిజాత్యాభిజాత్యాదిగుణవిశిష్టుఁడు నాయకుఁడనంబడు.

నాయకుఁడు (అధికారి) అభిజాత్యము (మంచివంశమునందుజన్మించుట) శీలము (మంచినడవడి లేక మంచిస్వభావము) శాస్త్రార్థపరిచయము, యుక్తాయుక్తములనెఱిఁగెడి

బుద్ధి, యౌవనము, ఉత్సాహము, మనోదార్ఢ్యము, సామర్థ్యము, వితరణము, పరిశుద్ధత్వము, శూరత్వము, ప్రజలయందనురాగము, సత్యము, ధైర్యము, ప్రియోక్తి, మానము, తేజస్సు, యోగ్యవృత్తి, వాచాలత, బహుశాస్త్రానుభవసిద్ధపరిజ్ఞానము, కృతజ్ఞత, దూషకసాంగత్యరాహిత్యము, ధార్మికత్వము, సుభగత్వము, (కోరఁదగినతనము) ఆర్జవనత్వము, ప్రభుత్వము మొదలగువిశేషణములుగలవాఁడు కావలయు.

౨. ధీరోదాత్తాది భేదంబువలన నానాయకుఁడు చతుర్విధంబుగం బేర్కొనంబడు.

అట్టి నాయకుఁడు ధీరోధాత్తుఁడు, ధీరోద్ధతుఁడు, ధీరలలితుఁడు, ధీరశాంతుఁడని నాలుగుభేదములచేతఁ జెప్పంబడును.

3. ధీరుఁడు, గంభీరుఁడు, కారుణ్యుఁడు, స్వయంకృతస్తుతిరహితుఁడు నిరహంకారుఁడునైన నాయకుఁడు ధీరోదాత్తుఁడనంబడు.

అందుఁ దాలిమిగలవాడును ముఖవికారాదులచేతఁ దనమనసులోని సంతోషాదుల కలిమిని వెలిపుచ్చనివాఁడును దయగలవాఁడును తన్నుఁబొగడుకొననివాఁడునునగు నాయకుఁడు ధీరోదాత్తుఁడు అనఁబడును.

ఉ. "ఉ॥ మోయనివార్థి సెత్తురులబ్రుంగనిరాముఁడువంకవిల్లుగాఁ, జేయనిపైఁడికొండతనుఁజెప్పమదింపనిపెద్దయెట్టిచోఁ, బాయనినిక్కపంబులకుఁబట్టుధరిత్రిఁజెలుకృవిశ్వభూ, నాయకుఁడమ్మహాగుణసనాథునుదాత్తతయొప్పనెప్పుడున్" — ఇందు మోయనివార్థియనుటచేగంభీరత్వమును, నెత్తురులబ్రుంగనిరాముఁడు అనుటచే అనాయాసముగా శత్రువులను గెలుచుసామర్థ్యమును, వంకవిల్లుగాఁజేయుని పైఁడికొండయనుటచేత ధీరత్వమును, తనుఁజెప్పమదింపని పెద్దయనుటచేత తన్నుఁబొగడుకొనమియు, నిక్కపంబులకుఁ బట్టు అనుటచేత సత్యమునుగలవాఁడనుట దెలుపఁబడియెను. గ్రంథాంతరములందు సత్వాఢ్యత్వాది విశేషగుణములు దెలుపఁబడియెడి. (సత్వాఢ్యత = సుఖదుఃఖాదులకు లోనుగాని స్వభావము).

౪. అతికోపనుఁడు, నతిమత్సరుఁడు, నతిగర్వియు, సత్యహంకారబలాన్వితుఁడు, నాత్మశ్లాఘాచతురుఁడును, చంచలచిత్తుఁడునగు నాయకుఁడు ధీరోద్ధతుఁ డనంబడు.

మిక్కిలి కోపముగలవాఁడును, మిక్కిలి యోర్వలేనితనముగలవాఁడును, మిక్కుటమైన మదముగలవాఁడును, మిక్కుటపుఁ బెద్దఱికముగలవాఁడును, తిన్నుఁబొగడుకొనుట

యందాసక్తిగలవాఁడును నిలుకడలేని బుద్ధిగలవాఁడునగు నాయకుఁడు ధీరోద్ధతుఁడు అనఁబడును.

ఉ. "మ॥ ధరసర్వంకషగర్వమున్ బిరుదమాత్సర్యప్రవిధ్వంసమున్ । బరభూపాలపలాయనప్రకటనప్రౌఢంబుఁ గ్రోధోదయా । కరముం గ్రూరమునై చళుక్యవిభునుగ్రవ్యగ్రకేతుస్థితాంబరఖేలత్కరవాలభైరవసురూపంబొప్పఁ బోరాటలన్."—ఇందు క్రమముగా గర్వమును మాత్సర్యమును ఆత్మశ్లాఘయు కోపమును జెప్పఁబడియెను. ఇవిగాక క్రౌర్యమును మాయయుఁ గొన్నియెడలఁ జెప్పఁబడియున్నవి.

౫. స్మరభీతుఁడును స్త్రీపరవశుఁడును భోగాసక్తుఁడును సుందరుఁడునగు నాయకుఁడు ధీరలలితుఁడనంబడు.

మన్మథభీతిగలవాఁడు (మిక్కిలి మోహమునొందువాఁడు) స్త్రీలతోఁజేరి చొక్కుచుండువాఁడు పూదండలు పరిమళచందనము మొదలగువానివలని సుఖానుభవమును గోరువాఁడు చక్కఁదనముగలవాఁడునగు నాయకుఁడు ధీరలలితుఁడు అనఁబడును.

ఉ. "చ॥ అరుదగురాజ్యతంత్రమునయక్రియ చేతికినిచ్చి విశ్వభూ । వరుఁడఖిలాంగసుందరియువారణయానయు నిత్యదృష్మనో । హరయును నై తనర్చు విజయాంగనతోడిదలోకమై నిరం । తరము సుఖించుచుండు నవదర్పకుఁడై సుభగత్వమేర్పడన్."—ఇందు రాజ్యతంత్రమునయక్రియ చేతికినిచ్చి యనుటచే నిశ్చింతతయు, విజయాంగనతోడిదలోకమైయనుటచే స్త్రీపరవశత్వమును, నిరంతరము సుఖించుచు ననుటచే భోగాసక్తతయు, నవదర్పకుఁడై యనుటచే సౌందర్యమును క్రమముగాఁ జెప్పఁబడియెను. ఈయుదాహరణమువలన నిశ్చింతత (రాజ్యవిషయమైన చింతలేమి) ఒకగుణముగా నిటగ్రహింపనయ్యెను.

౬. సుభగుఁడును శుచియు వివేకియు నభిమానియు మృదువును సద్విజాది వంశసంభవుఁడునగు నాయకుఁడు ధీరశాంతుఁడు.

చక్కఁదనముచేఁ గోరఁదగినవాఁడును పరిశుద్ధుఁడును వివేకము గలవాఁడును మానముగలవాఁడును తిన్నఁదనముగలవాఁడును యోగ్యులయిన బ్రాహ్మణులు మొదలగువారి వంశములందుఁ బుట్టినవాఁడునైన నాయకుఁడు ధీరశాంతుఁడు అనఁబడును. (బ్రాహ్మణులు మొదలగు ననుటచేత వణిక్సచివులు గ్రహింపనగువారు.)

ఉ. "ఉ॥ శ్రీయుతులై యశేషసముచేతనులై వివిధాగమాదివి । ద్యాయతనంబులై రసికులై సుఖులై తరుణీవిహారపు । ష్పాయుధులై చరింతురుధరామరులట్టులకాదె రాజనా । రాయణదేవుచేఁబడిననచ్చెరువేయభిరామసంపదల్."—ఇందు శ్రీయుతులనుటచేత కలిమియు, అశేషసమచేతనులనుటచే వివేకమును, విద్యాయతనంబులనుటచే పాండిత్యమును,

రసికులనుటచేత సరసత్వమును, తరుణీవిహారపుష్పాయుధులనుటచేత సుభగతయు, సుఖులైయనుటచే భోగపరత్వమును, ధరామరులనుటచే బ్రాహ్మణవంశమును జెప్పఁబడియెను. దీనిచే ధీరశాంతనాయకునికి సంపన్నత్వభోగపరత్వ పాండిత్యగుణములును గ్రాహ్యములయ్యెడిని.

ఈనలుగురును శృంగారాదిరసములకు సమానాధారభూతులగు నాయకులు. వీరుగాక కేవల శృంగారరసాధీనులగు నాయకులు నలుగురుగలరు వారెవ్వరనిన.

౭. శృంగారనాయకులు స్త్రీలతోడి విహారదశలనుబట్టి అనుకూలుఁడు శఠుఁడు దక్షిణుఁడు ధృష్టుఁడు ననంబడుదురు.

౮. ఏకపత్నీవ్రతుఁడై ప్రియురాలుకోరినవానినెల్ల నేకొఱఁతయు లేక నొనగూర్చుచు వర్తించునాయకుఁ డనుకూలుఁడు.

ఉ. “శా॥ సద్రాగాన్వితగానొనర్చుఁగరసంచారోపచారంబులన్, భద్రశ్రీపరిలిప్తఁజేయుసుమనఃపర్యాప్తగావించుయు, క్షుద్రద్రవ్యప్రతిపత్తిచేవసుమతింగాఁజాలబాలించుని, న్నిద్రప్రీతిఁజతుక్యనాధుఁడుధరిత్రీకాంత నెల్లప్పుడున్.”—ఇందు సద్రాగాన్వితఁజేయుట మొదలగువానిచేతఁ బ్రియురాలికోరికలనెల్ల నెఱవేర్చుటయు నిర్నిద్రప్రీతియనుటచేత ప్రీత్యతిశయమును దేటపడుచున్నది.

౯. ఒకరికిఁ దెలియనీయక యప్రియముచేసి ప్రియురాలికిఁ బరితాపము పుట్టించు నాయకుఁడు శఠుఁడు

ఉ. “ఉ॥ వల్లభయైనకీర్తిసతివార్తలనిమ్ములవించువిశ్వభూ, వల్లభుఁడర్థమస్థలకువావిరినిచ్చుటకీరసంబుసం, ధిల్లదులచ్చికేయెడలఁ దీయపుఁజూపులలోనఁగెంపురం, జిల్లనకాకధీరలకుఁ జిత్తమునందొక వింతగల్గునే.”—ఇందు కీర్తి కాంతమాటలనువినుట లక్ష్మికి అప్రియమని యెఱుంగునది.

౧౦. పెక్కండ్రు ప్రియురాండ్రయం దొక్కరీతిని మొగమోటముంచి యొందఱకును బ్రియముజనింపవర్తించు నాయకుఁడు దక్షిణుఁడు.

ఉ. “మ॥ అరుదెందైనఁజతుక్యవిశ్వవిభు నెయ్యంబొక్కచందంబునన్, గరమొప్పారుచునుండుసైంధవిపయిన్ గాంధారిపైనించుఘూ, ర్జరిపైమాళవిపైవరాటికపయిన్ సౌరాష్ట్రిపైగౌడిపై, సరినేమాటలురాకరాజతనయాశంకామతింజేయుచున్.”—ఇందు సైంధవిమొదలుగాఁగల ప్రియురాండ్రనేకులయందు సరినేమాటలురాకయుని సమానదాక్షిణ్యముతో ప్రియుఁడువర్తించుట చెప్పఁబడెను.

౧౧. అన్యస్త్రీసంభోగచిహ్నములు స్పష్టముగాఁ దెలిసి మిక్కిలి కోపము నొందిన ప్రియురాలికి జంకక వర్తించునాయకుఁడు ధృష్టుఁడు.

ఉ. "చ॥ ఒరసిచళుక్యభూపతికి నోడినవైరికిఁగాననంబులోఁ, గరిమదగంధముంగుటిల కంటకరేఖలుఘర్మితాంగముల్, సురతవికారలీల్కఁ దలచూపినఁదత్సతియల్కఁ జెందెఁద, ద్వరుఁడును దేటగాఁ దెలిపెవక్రతనమ్మదయెన్ని చెప్పినన్."—ఇందు కరిమదగంధము మొదలగువానిని పరిమళచందనాదులవలని చిహ్నములుగా నెంచి ప్రియురాలు కోపించినను పురుషుఁడు జంకక వానివాస్తవస్థితిని దెలియఁజేయుట తేటపడుచున్నది.

౧౨. ఈనాయకులకు విహారాదులందు సహాయులు పీఠమర్ద విటవిదూషక చేటకులనువారు నలుగురగుదురు.

(వీరు నాయకసచివులనంబడుదురు.)

౧౩. నాయకునికంటె నించుక తక్కువైన గుణలక్షణములు గలిగి సర్వకార్యములను జేయఁజాలినపురుషుఁడు పీఠమర్దుఁడు.

ఉ. "ఉ॥ ఆయెడనొక్కనర్మసచివాగ్రణియిట్లను నాయఖండతేజోయుతయద్భుతంబొకటి చూచితిఁజూ పెదనీకు నాదుచే, చాయ నెచూడుమభ్రమునఁ జక్కఁగనల్లదె నల్లమబ్బులోఁ, బాయవుకొన్ని క్రమ్మఁకులున్నపాయవుఁజుమ్మ వినాకభూజముల్. చ॥ అనవినినవ్విసూక్ష్మగతి నారసియారసి కావతంసుఁడిట్లను."—ఇందు నర్మసచివుఁడు తెలిసికోలేనిదానిని నాయకుఁడు తెలిసికొనెనుగనుక ఈసచివుఁడు పీఠమర్దుఁడయ్యెను.

౧౪. వానికంటెఁ గొంచెము తక్కువైనవాఁడు విటుఁడు. నాయకోపయోగమైన సంగీతాదివిద్యలలో నేదేనొక విద్య నెఱిఁగినవాఁడు విటుఁడనికొందఱు.

ఉదాహరణమూహ్యము.

౧౫. మాటలయు నంగములయు వికారములను గనఁబఱిచి యెల్లప్పుడు నవ్వించుచుండువాఁడు విదూషకుఁడు.

ఉ. నాటకాదులయందు స్పష్టము. శాకుంతలమునందు "ఒకటి ఋషులపని మఱియొకటి అమ్మగారియుత్తరువు. ఏమిచేయవచ్చును అనిరాజు చెప్పఁగా మాఢవ్యుఁడు త్రిశంకువువలె నడుమ వ్రేలుచుండుము. అనెను." ఇందు త్రిశంకువువలె వ్రేలుచుండుమనునది నవ్వుఁ బుట్టించుమాట. ఈమాట చెప్పినవాఁడు విదూషకుఁడు.

౧౬. స్త్రీపురుషలనుగూర్పనేర్పుగలవాఁడు చేటకుఁడు.

ఉ. "మ॥ లలనాయీయెలనాఁగఁబెండ్లియగువాలాయంబుచేదిక్షమా। తలనాథుండిదినమ్మవేనినిజమంత్రప్రౌఢిరప్పింతునా। నలనాసత్యసమానుఁజూడుమనిపంతంబొప్పమాయాజపా। కలనాదంభముపూనిమానిదిశలాకర్ణించిమజ్జాయనన్॥ మ॥ ఇదిసంధింపఁగవేళయంచువసురాజేంద్రుండునీరంధ్రనీ। రదవారప్రతిసీరవెల్వడినతారాభర్తలీలన్ లతా। చ్ఛదసంఛాదికఁబొసినిల్చె నెదుటన్."—ఇందు సన్యాసివేషముదాల్చిన సచివుఁడు మంత్రమనెడి నెపముచేత వసురాజును గిరికాసమీపమునకు రప్పించెనుగనుక ఈ సచివుఁడు చేటుఁడయ్యెను.

వీరుగాక కామశాస్త్రప్రసిద్ధులు భద్రుఁడు దత్తుఁడు కూచిమారుఁడు పాంచాలుఁడని నలుగురు నాయకులుగలరు.

నాయికాప్రకారము.

౧౭. నాయిక స్వీయ పరకీయ సామాన్యయని త్రివిధయగు.

౧౮. మంచిస్వభావము క్రమమైన నడవడి యుక్తములయిన సుగుణములు సిగ్గును గలిగిన సద్వంశసంభూతయగుపతివ్రతస్వీయ.

ఉ. "చ॥ అలఘుచరిత్రలన్ శుభగుణాన్వితలున్ గురుబంధుమిత్రవ। త్సలలునుదర్పహీనలునుధర్మవిధిజ్ఞలరూపసంపదా। కలితలునైనదారికలఁగానికలిత్తురుసంధివేళలన్। నలినహితేందువంశనరనాథులువిశ్వనరేంద్రభర్తకున్."—ఇందు అనఘచరిత్రలు మొదలగువిశేషణములవలన మంచినడవడి మొదలగునవియు నలినహితేందువంశ నరనాథులనుటవలన సత్కులమునందలి పుట్టుకయుఁ జెప్పఁబడెను.

౧౯. పరపురుషునియందిచ్ఛగలిగి యాయిచ్ఛను మఱుఁగుపుచ్చుటయందాసక్తమయిన మనసుగల నాయికపరకీయ.

౨౦. పరకీయ కన్యయని పరోఢయని ద్వివిధయగు.

౨౧. యావనవతియు సిగ్గుగలదియు వనవిహారాదులందుఁ బ్రియముగలదియు తాను గోరినవరునకిచ్చుమాటలు తనవారాడుకొనఁ గోరునదియునైన పడుచు కన్యయనంబడు.

ఉ. "ఉ॥ స్ఫాలకఫాలభాగలును సంకుచితస్తనబింబలున్ విక । ల్పాలసబాలలీలలును నల్పవివేకలునైన వైరిభూ । పాలురముద్దుఁగన్నియలభాగ్యము నెన్న దురర్థివిశ్వభూ । పాలునిరాజ్యలక్ష్మికి సపత్నిక లయ్యెదరంచుఁ బ్రాశ్నికుల్॥"—ఇందు స్ఫాలకఫాలభాగలు మొదలగుమాటలచేత యౌవనాదిధర్మములు తేటపడుచున్నవి. కన్యపిన్నదైనను ఒక పురుషుని వరించునిచ్ఛచేత రాగముతోఁ జూచుటంబట్టియు ఆపురుషుని పొందు స్వతంత్రతలేమినిఁ బట్టియు పరకీయనాయికగా గ్రహింపఁబడియెడి.

౨౨. ఒకపురుషునిఁ బెండ్లాడి వానిమనసున కెక్కునడవడితో గృహకృత్యములందు సమర్థురాలై వర్తిల్లుచుండియు, పరపురుషాసక్తి గలనాయిక పరోఢయైన పరకీయ.

ఉ. "సీ॥ పారసీకక్షమాపతులచొప్పడఁగించి నేర్పుమీఱఁగ మోహనిద్రవుచ్చి । యవనసేనాధినాయకుల దోస్తంభసంభరితప్రతాపదీపంబులడఁచి । యభిభూతఖానమల్కావిష్కృతాయశో ధ్వాంతసంతతి కాత్మసంతసిల్లి । సముదముష్కరతురుష్కప్రాస్తసీమల నడుగు మోవఁగనీకయరుగుదెంచి । ప్రాజ్యసామ్రాజ్యయగువారిరాజ్యలక్ష్మి । కదనసంకేతమున జారకాంతయగుచు । నంచితస్ఫూర్తి నిన్ను వరించెనౌర । వైరిగజసింహ యోబయ నారసింహ॥"—ఇందు క్రమముగా మొదటిపాదమునందు స్వభర్తను నిద్రపుచ్చుటయు, రెండవపాదమునందు దీపము నార్పుటయు, మూఁడవపాదమునందు చీఁకటివేళ సంతోషముతో బయలుదేఱుటయు, నాలవపాదమునందు భయములేక చీఁకటిలో సంకేతస్థానమునకు వడిగా నడచిపోవుటయును జారస్త్రీలక్షణములు చెప్పఁబడెను అని తెలియునది. ఇటిధర్మములుగల జారస్త్రీ నాయికలలో నెన్నఁదగినది కాదని కొందఱు సత్ప్రబంధములందు పరోఢను గ్రహింపరందురు.

౨3. సంగీతము అభినయము మొదలగువిద్యల నెఱిఁగి యత్యాసక్తిఁ గలదానివలెఁ గపటలీలామాధుర్యముఁ గనఁబఱుచుచు నించుకేనియుఁ దనయభిప్రాయమును వెలిపుచ్చకవర్తించు బోగముదియైననాయిక సామాన్య.

ఉ. "అనిఁబరగండభైరవభుజాసివడింబడిపుణ్యమూర్తులై । వినుతగతింజరించుఁ జలవీరులఁ గైకొని యొద్దనారము । న్ననఁగి పెనంగి కూర్చు సువిటావళులందొలఁగించి రప్సరో । వనితలు పైఁడి వెట్టి నిలువంగలవే వెలయాండ్రకూరుముల్॥"—ఇందు పైఁడివెట్టి విలువంగలవే

అనుటచేత ధనమిచ్చునంతవఱకుఁగూడ భోగము దాని ప్రేమమునకు నిలుకడలేమి తెలుపఁబడియెను.

౨౮. అందు స్వీయ ముగ్ధ మధ్య ప్రగల్భ యని త్రివిధయగు.

(1) యౌవనము కలుగఁగానే రతిననుసరించిన శృంగారచేష్టలేవియు నెఱుఁగక సిగ్గుతోడి మనోజ్ఞప్రవర్తనముతో వర్తించు నాయిక ముగ్ధ.

ఉ. "శా॥ ఆలాపంబున కుత్తరంబొసఁగదాయాసంబునం గానితా । నాలోకింపదు పాటలాధరమరందాస్వాదసమ్ముగ్దముం । దాళంజాలదు కౌఁగిలియ్యదు తనూతాపంబు చల్లాఱఁగా । నేలజ్జావతి తద్రతంబు దయితాభీష్టంబు గాకుండునే॥"--ఇందు ఉత్తరంబొసఁగదు ఆలోకింపదు తాళఁజాలదు కౌఁగిలియ్యదు అనుమాటలచేత శృంగారచేష్ట యెఱుఁగమియు సిగ్గు కలిమియు తేటపడుచున్నవి.

(2) యౌవనమునకుఁదగిన కామసంపత్తియు యథోచితలజ్జయు క్రీడాసక్తియుఁగల నాయిక మధ్య.

ఉ. "సీ॥ ప్రసోన్నతసమాయతాంగవిస్ఫూర్తిపై నిబిడలావణ్యంబు నిట్టత్రోవ । నేపథ్యశృంగారనియమితరచనపైఁ దారుణ్యసంపత్తి తళుకులొత్త । మిళితరాగాభోగ మృదుగల్లపాళిపై సమ్మదోద్రేకంబు జాలువాఱ । లాలితలజ్జావిలాసంబుపై సాంద్రకందర్పదర్పంబు కందళింప । నుబ్బునుల్లంబు చనవులనుగ్గడింప । నెల్లయైమధ్యపిశ్వేశ వల్లభుండు । భావజక్రీడఁగవఁగూడి పరిణమింత్రు । విమల హేమంతశిశిరకాలములయందు॥"—ఇందు అంగవిస్ఫూర్తి యనుటచే యౌవనమునకుఁదగిన అవయవవికాసమును, తారుణ్యసంపత్తియనుటచే యౌవనాభివృద్ధియు, సమ్మదోద్రేకమనుటచే రతియందలియుత్సాహమును, లజ్జావిలాసమనుటచే యథోచితలజ్జయు, కందర్పదర్పమనుటచే కామసంపత్తియుఁ దోఁచుచున్నయవి.

(3) నిండినయౌవనమును కామావేశబుద్ధియు మన్మథవ్యాపారచతురతయు రతియందు లయించినమనసుగలిమియుఁగలనాయిక ప్రగల్భ (ప్రౌఢ).

ఉ. "సీ॥ పయ్యెదకొంగులోపలఁ బిక్కటిల్లెదు నివ్వెఁగుఁజన్నులనింపుసొంపుఁ దళుకుతో లజ్జకుఁదలమీటి క్రాలెడు నిడువాలుఁజూపులనిశితగతియుఁ । బ్రణయానురాగసంపత్తిలోఁ గొంకకమున్నాడియే తెంచు మొక్కలంబు । నొడికంపుఁజేఁతలయొఱపెఱింగినవింత వీడ్పాటుపనిగల మోఁగుఁదనముఁ । గలిగి తమకించు నెడలఁ బ్రగల్భఁదగిలి । వేడ్కవిహరించుఁ జాళుక్యవిశ్వవిభుఁడు । చారువర్షావసంతర్తుసమయములను । బాలితాఖిలరాజ్యవైభవమెలర్ప॥"—ఇందు మొదటిపాదమునందు యౌవనపరిపూర్తియు రెండుపాదమునందు లజ్జాన్యూనతయు మూడవపాదమునందు కామావేశబుద్ధియు నాలవపాదమునందు మన్మథవ్యాపారచాతుర్యమును మనోలయమును క్రమముగాఁ జెప్పఁబడెను.

౨౪. మధ్యాప్రగల్భానాయికలు ధీర ధీరాధీర యధీర యని మరల ముత్తెఱంగులు గలవారగుదురు.

(1) స్పష్టముగాఁ దప్పుగనఁబడుచున్న నాయకునిఁజూచి వినయములును మృదువులు నైన మాటలచేఁ బరిహసించునాయిక మధ్యధీర.

ఉ. "చ॥ లసితములైనలేఁజెమటలంజెలువారెడి మేనితావియున్ । బూసఁగవిలోచనాంతములఁబొంపిరివోయెడివింతరాగమున్ । వసుమతి గారవించుచు శ్రమంపడకుండిన నేలకల్గునిం । పెసఁగఁగనంచుఁబల్కెఁ దరళేక్షణయోర్తుచళుక్యవల్లభున్॥"—ఇందు లేఁజెమటయు మేనితావియు కన్నుల యెఱ్ఱఁదనము నె పరస్త్రీసాంగత్యమ నెడి తప్పును స్పష్టముగాఁ దెలుపుగుఱుతులని యెఱుంగునది.

(2) ప్రియుఁడుచేసినతప్పును గన్నులారఁజూచి తాలిమిలేక కోపించి కన్నులనీళ్లుగార్చుచుఁ దగిన వక్రపుఁబలుకులు పలుకునాయిక మధ్యధీరాధీర.

ఉ. "చ॥ చతురతవిశ్వభూవిభుఁడుజాదులుమాళవికిచ్చెనిచ్చినన్ । బ్రతిభవహించిలాటిపిదపందనకిచ్చినపాటలంబులం । బతిపయిఁబాఱఁజల్లినవబాష్పకణంబులురాలరోషభాషితయగుచుండెనత్తెఱఁగుచిత్తమునంబరికించియోకదే॥"—ఇందు ప్రియుఁడు జాజులు ముందుగా మాళవికిచ్చి పిమ్మట పాదిరిపువ్వులు తనకిచ్చుటను ప్రత్యక్షముగాఁజూచి కోపించినలాటి ధీరాధీరయని తెలియునగు.

(3) తప్పుచేసినప్రియునిపైనలిగియు ననురాగముచేఁ గన్నుల నీళ్లొలుకఁగా సాభిప్రాయములైనమర్మమునాటెడు పరిహాసపుమాటలాడెడినాయిక మధ్యాధీర.

ఉ. "చ॥ ఒదవెడువేడ్కఁదన్నుమునునూఱడఁబల్కెమొఱంగిచన్నచ । క్కదములరోషబాష్పకణగద్గదభాషలచేతఁజెప్పుచున్ । ముదితచళుక్యవల్లభునిమ్రోలఁదనర్చుటఁజూచి నెచ్చెలుల్ । ముదనునిచేఁతకుందరుణిమానములేఁతకునొచ్చిరిచ్చలన్॥"—ఇందు మొఱంగిచన్నచక్కదములు మర్మము నాటనాడెడు పరిహాసములని తెలియునది.

(4) కోపము కనఁబడనియ్యనిమాటలును బనులును బొందుపడఁదగిన వ్యాపారములవలనఁ దప్పుచేసినప్రియునిఁ గలఁతనొందించునాయిక ప్రగల్భధీర.

ఉ. "చ॥ వెలఁదిపరాంగనాప్తుఁడగువిశ్వనృపాయినిఁజూచుచూం । పులుపచరింపదయ్యెమణిపుత్రికఁజూచుటకారణంబుగాఁ । జిలుకకునత్తఱింజదువుచెప్పుకతంబునఁబల్కదయ్యెఁదో । య్యాలియెదురేగదయ్యెఁగలహంసికినెన్నడఁజూపుచుండుటన్॥"—ఇందు మణిపుత్రికఁజూచుట చిలుకకుఁ జదువుచెప్పుట కలహంసకునడనేర్పుట అనుపనులు పొందు

పడఁగా బ్రియునిఁజూచుట బ్రియునితో మాటలాడుట బ్రియునెదుర్కొనిపోవుట అను పనులవలనఁ బ్రియునిఁ గలఁతపెట్టుటయని తెలియవలయు.

(5) తప్పుగలప్రియునిఁజూచి కోపమును అధైర్యమునుగనఁబడునట్టి మాటలాడునాయిక ప్రగల్భ ధీరాధీర.

ఉ. "మ॥ అతివా నాకుఁజళుక్యనాథుచతురవ్యాపారముల్ విన్నసం । తతమోదంబుజనించునంతటనధూర్తక్రీడలాలించినన్ । బ్రతిపన్నంబగుఁగోపమప్పుడటుసోత్ప్రాసోక్తికింజొచ్చినన్ । హితమందస్మితమబ్బుమోమునకు మున్నీకౌతుకంబెట్టిదో॥"—ఇందు చతురవ్యాపారములచేత మోదమును ధూర్తక్రీడలువినుటచేతఁ గోపమును సోత్ప్రాసోక్తికిఁ జొచ్చునప్పుడు మందస్మితమును గలుగుననుటచే కోపమును అధైర్యమును ఊహించుకొనవలయు.

(6) ప్రియుఁడు తనకోపమును మాన్చునపుడతనినుపేక్షించి పిమ్మటనాప్రియునిఁజేరి యూరార్చునాయిక ప్రగల్భాధీర. ।

ఉ. "శా॥ ఆపంచాయుధుపెంపునాహిమకరాహంకారమాకోకిలా । టోపంబుం వరియింపలేక సతినిందుంగూర్మితోధైర్యసీ । మాపర్యాప్తికినెగ్గుగా మణిరణన్మంజీరపుంజీకృత । త్స్వాపవ్రాతముచూడమ్రొక్కితలఁచెంజాళుక్యవిశ్వేశ్వరున్॥"—ఇందుమన్మథాదుల వలని బాధను సహింపఁజాలనిదై ప్రియునిమ్రొక్కితలఁచెననుటచేత ముందతనినుపేక్షించి పిమ్మట విరహవేదనసహింపలేక ప్రార్థించుట యూహ్యము. /

౨౬. ఈమధ్యాప్రగల్భానాయికలు జ్యేష్ఠకనిష్ఠయనుపేళ్లచే మరల ద్వివిధలగుదురు.

మిక్కుటమయిన ప్రియునిప్రేమమునకుఁ బాత్రురాలగునది జ్యేష్ఠయు, అట్టిది కానిది కనిష్ఠయునని తెలియవలయు.

౨౭. మఱియు శృంగారరసాశ్రయలగు నాయికలెనమండ్రుగలరు.

౨౮. వారు స్వాధీనపతిక ఖండిత ప్రోషితప్రియ విరహోత్కంఠిత అభిసారిక కలహాంతరిత సంప్రవాదిని (విప్రలబ్ధ) వాసకసజ్జిక నాఁబడుదురు.

(1) ఇంపుగా ననువర్తించు ప్రియుఁడుగలదై యతనిచే నియ్యఁబడునట్టి యాభరణాద్యలంకారములచేతఁ బ్రసిద్ధురాలగునాయిక స్వాధీనపతిక.

ఉ. "మ॥ ప్రతిపక్షప్రతిపాదితక్షతులు మాపంజెప్పలేవెన్నఁడున్ । బ్రతికాల స్వకృతోత్సవాభరణభద్రశ్రీవిమిశ్రక్రియా । చతురత్వంబెలరారు మందు నెపుడుంజాళుక్య

విశ్వేశ్వరుం । బలిగానోఁచినరత్నగర్భయనులాభంబొప్పఁబోఁపృథ్వికిన్ ।" — ఇందు రత్న గర్భయను లాభంబొప్పననుటచే ప్రియునిచేనిర్వ్యఁబడిన యాభరణాదులచేఁ బ్రసిద్ధురాలగుటయుఁ దక్కినవాక్యములచే ప్రియుఁడు స్వాధీనుఁడగుటయు నూహ్యములు.

(2) రాత్రియంతయు నన్యస్త్రీతోఁ గూడియుండి తెల్లవాఱఁగానే సంభోగచిహ్నములతోఁ దనయింటికివచ్చిన భర్తనుపీడనాడు నాయికఖండిత.

ఉ. "శా॥ నాకు స్పృశ్యపమీరసూచితతనూసౌరభ్యమింపారఁగా । శ్రీరీసంగమశంసిమైఁగని గాసిల్లెంబ్రకాశాంగజా । కాకుంఠైవిలసిల్లువిశ్వవిభుపైఁగర్ణాటికాశ్రీరితో।నారాజాస్య నెఱుంగదచ్చెరు వెదేశ్యామోదఖేదంబిలన్."— ఇందు కాశ్మీరీసంగమశంసిమైనఁగని కర్ణాటి విశ్వవిభుపై గాసిల్లెననుటచే ఖండితాత్వము సూచితము.

(3) ప్రియుఁడు పరదేశమునకుఁబోయి మరలగాక తడయుటచే సంకటపడెడి నాయిక ప్రోషితపతిక.

ఉ. "ఉ. శ్రీశుఁజళుక్యవిశ్వనరణీశుభజింపఁదలంచిచన్నయా । త్నేశుఁడువచ్చునంతనుఁబురేందిరకుంబ్రభవించెఁదోడుఫ్రా । నాశలమాఁగుపాటుమలినాంబరభావమునంగవర్ణసం । క్లేశవికారముల్ నిగవలేపతయుల్ సుమనోవిముక్తియున్."— చన్నయాత్నేశుఁడు వచ్చునంతను ఆశలమాఁగుపాటు......సుమనోవిముక్తియుల్ ప్రభవించెనుటచే ఇఁదు ప్రోషితభర్తృకాత్వము సూచితము.

(4) అనురాగము గలవాఁడయ్యును ప్రియుఁడు కార్యాంతరప్రతిబంధకముచేత నింటిరానియెడ నాతని యెడఁబాటు నోర్వక రాత్రియంతయు విచారగ్రస్తయగు నాయిక విరహోత్కంఠిత.

ఉ. "చ. నవరతగీతవాద్యనటనంబురుచించినరాకతక్కనో। వివిధకవిప్రబంధరసవీథులఁదేలితలంపఁడయ్యెనో । గవయుగురాచకర్జములుగల్గెనొగాక చళుక్యమేదినీ । ధవుఁడిటులేటికిందడయుఁజారలు వెల్లఁదనంబుఁగూరెదున్."— ఇందు మొదటి మూఁడు పాదములందును ప్రియుఁడురామికిఁ గారణములూహింపఁబడుటచేతను, నాలవపాదమునందుఁ జళుక్యమేదినీశ్వరుఁడేటికిందడయు ననుటచేతను ప్రియుఁడు అనురాగముగలవాఁడనుట తేటపడుచున్నది. కనుక విరహోత్కంఠితాత్వమూహ్యము.

(5) దిక్కు దెలి... కటికిచీఁకటియందుఁగూడ తమకమువలన వెనుదీయక ప్రియునిఁగూర్చిపోవునట్టి నాయిక యభిసారిక.

ఉ. ... ఘనసామఘనాఘనావళితముల్ గేలాలధారాళముల్ । భయదోద్యచ్ఛతకోటి ... గాసిల్లుపోరాటలోఁ । ప్రియులీలాచపలావలోకములశోభిల్లుంబ్రసన్నాకృ... । జయుసమంతినివచ్చి మెచ్చికవయుల్ జాళుక్యవిశ్వేశ్వరున్."— ఇందు ఘనాఘనావళితము మొదలగు యుద్ధవిశేషణముల యర్థాంతరముచేత అంధకారముసూచితము. దానియందు వచ్చికవయుననుటచే అభిసారికాత్వమూహ్యము.

(6) ప్రణయకోపము ... ప్రియునితో మాటలాడకయుండి పిమ్మట మన్మథతాపముచే ...ము నాయిక కలహాంతరిత.

ఉ. ... లయ ల్గెవిశ్వవిభుతో మన నెచ్చెలిరిత్తయల్కవున్ । దెలియఁ

వరాజుదర్పకుఁడు తీవ్రతవిల్లు దియెక్కువెట్టెఁగ్రో । స్మైలవ్రీడ తెంచెనింకఁ గరణీయము సఖ్యము చేయు నేర్పుతో । య్యలియళికేందురేఖకును నవ్విభుపాదపయోజలక్ష్మికిన్."—ఇంతో య్యలియళికేందురేఖకును నవ్విభుపాదపయోజలక్ష్మికిని సఖ్యము చేయుట ఇంక కరణీయమనుటచే అంతకుముందు ప్రియుని నుపేక్షించి యుండి యతఁడు కోపింపకొనఁగ సఖ్యము గోరుట తోఁచుచున్నది గాన కలహాంతరితాత్వమూహ్యము.

(7) సంకేతస్థానమునకు రమ్మని దూతికనంపి తన్ను వంచించి రాకయున్న ప్రియునుద్దేశించి
చింతించు నాయికసంవాదిని. ఇదే విప్రలబ్ధ.

ఉ. "శా. చాళుక్యక్షితినాథ నీపనుపునన్ సౌరంధ్రియే తెంచెనీ । వేలో యాలవ చేసి రామికినుండి పొవ్వసముం గాల్చెనా । యాలాపంబులు నమ్మవేని యుసురమ్మా దూతుక నీటిచేఁ । జాలం బంకిలభాగమైన విలసత్సంకేతసద్మస్థలిన్."—ఇది నాయికపనిగూర్చి చెప్పు దూతికవాక్యము. నాయాలాపంబులు నమ్మవేని కన్నీటిచేతఁ బంకిలభాగమైన సంకేతస్థానముఁ జూతువు రమ్మనుటచే విప్రలబ్ధాత్వమూహ్యము.

(8) ప్రియుఁడలంకరించుకొని పనియింటికి వచ్చుట నెఱిఁగి తాను నలంకృతురాలై
యాతని రాక కెదురు చూచు నాయిక వాసకసజ్జిక.

ఉ. "మ. పరిలేపస్ఫుటహేమకుంభకుచయుగ్ ప్రాలంబముక్తాఫలా। బరవిభ్రజితమూర్తియుక్ వికచపుష్పస్రగ్వితానాంతర । స్ఫురితాకారయునై వెలందుక కడున్ శోభిలె విశ్వావనీ । వరుఁడే తెంచె జయాస్తతోన నెమనవ్వాస్త్రాదిశేషప్రతతిన్."—ఇందు జయాతో విశ్వావనీశ్వరుఁడు వచ్చెనన్న వార్తవిని వస్త్రాభరణలేపనాదులచే నలంకృతురాలయ్యెననుటచే వాసకసజ్జికాత్వమూహ్యము.

వీరికి దూతికలు ప్రాతివేశిని, సఖి, ధాత్రేయి, చేటి, లింగిని, శిల్పిని, దూతి, దాసి అని యెనిమిది భేదములు గలవారగుదురు. ఈ పేరుల ననుసరించి వీరిలక్షణము లూహించునది.

మీఁదఁ జెప్పఁబడినవారు గాక కామశాస్త్రప్రసిద్ధలయిన నాయికలు నలుగురు గలరు. వారు పద్మిని, చిత్రిణి, శంఖిని, హస్తిని అనఁబడుదురు. ఈ నాలుగుజాతుల నాయికలకును వరుసగా పురుషజాతులైన పాంచాలుఁడు కూచిమారుఁడు దత్తుఁడు భద్రుఁడు అనువారు నాయకులగుదురు.

వీరిస్వభావలక్షణాదులు కామశాస్త్రమువలన నెఱుంగఁదగినవి.

ఇది నాయకప్రకరణము.